నవతెలంగాణ
వరంగల్
1
శనివారం | మార్చి 23, 2024 | www.navatelangana.com

అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు : బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న



నవతెలంగాణ-వరంగల్

అక్రమ లేఅవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న అన్నారు. శుక్రవారం నగర పరిధి లోని 31 డివిజన్ శాయంపేట రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351లలో అనుమతులు పొందకుండా అక్రమంగా చేసిన లేఅవుట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్ సిబ్బంది, జెసిబి డోజర్ సహాయంతో వెంచర్లలో ఏర్పాటు చేసిన మట్టి రోడ్లు, హద్దురాళ్లను తొలగించి వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో వెంచర్లు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం టీఎస్ బీ-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందిన తరువాత మాత్రమే నిబంధనలకు లోబడి వెంచర్లుచేయడం, హద్దు రాళ్ల ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, నిబంధనలు బేఖాతరు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునేవారు నిబంధనల ప్రకారం లేఅవుట్‌లకు అనుమతులు ఉన్న సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని, అక్రమ లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీప్లానర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐపై పోక్సో కేసు నమోదు

- అరెస్ట్ చేసిన కేయు పోలీసులు
- రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఎస్సైగా పనిచేసి ప్రస్తుతం సీఐగా పొరుగుజిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారి సంపత్ పై ఫోక్సోచట్టం కింద కేసు నమోదు చేసినట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. ఈ మేరకు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండ్ విధించగా పరకాల సబ్ డివిజన్ జైలుకు తరలించినట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. 2022 సంవత్సరంలో కేయూ పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదురు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలున్నట్లు సమాచారం. ఈ విషయంలో మహిళా భర్త పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేసినట్లు తెలిపారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదురు అధికారి ఇంకా మహిళాతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు విచారణలో తెలినట్లు తెలిపారు. ఈ క్రమంలో సదరు మహిళా కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఇటీవల కేయూ పీఎస్ లో మహిళా ఫిర్యాదు చేయగా విచారణ చేసిన కేయు పోలీసులు.. గురువారం సదరు అధికారిపై అత్యాచారయత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండ్ విధించగా పరకాల సబ్ డివిజన్ జైలుకు తరలించి నట్లు కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు.

చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం కమీషనర్ వరంగల్ పరిధి లోని ఉర్సు, కరీమాబాద్, రంగశాయిపేట, జన్మభూమి జంక్షన్ తదితర ప్రాంతాల్లో, పారిశుద్ధ్యం, నీటి సరఫరా తీరును పరిశీలించిన కమీషనర్ పటిష్టంగా నిర్వ హించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నీటి వృథాను అరికట్టడానికి ఆన్‌ఆఫ్ వాల్వులను ఏర్పాటు చేసు కునేలా చూడాలని, గార్బేజ్ నిర్వహణ ప్రణాళిక బద్ధం గా జరగాలని,చెత్త నిల్వ ఉండకుండా ఎప్ప టికప్పుడు తొలగించాలని, స్వచ్ఛఆటోల ద్వారా చెత్తతరలింపు ప్రక్రియ జరగాలని కమీషనర్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్,సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ఏఈ మోజామిల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులపై మెడికల్ కమిషన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-వరంగల్

ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ ప్రభుత్వ డాక్టర్లు ఉంటూ ప్రైవేటు క్లినిక్‌లు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి డి.సాంబమూర్తి, హనుమకొండ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కాకతీయ మెడికల్ కాలేజీ ఆస్పత్రి, ఎంజీఎం లో పనిచేస్తున్న వైద్యులు లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న ప్రజలకు మాత్రం సరైన సేవలు అందించడం లేదని అన్నారు. కనీసం ఓపి కూడా చూడడం లేదని, ప్రైవేటు క్లినిక్ లు నిర్వహిస్తూ వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటున్నారన్నారు. గతంలోనే జిల్లా వైద్యాధికారులు, సూపరింటెండెంట్‌లు ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యూటీలో ఉండాలని జీవోలు జారీ చేసినా అవేమీ పట్టించుకో వడంలేదన్నారు. ప్రభుత్వ జీవోలను తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. హనుమకొండ మండలం పలువెల్పుల, గ్రామానికి చెందిన పసునూరి దేవేందర్ మతికి కారణమైన యూరాలజీ డాక్టర్ రణధీర్ రెడ్డి పై విచారణ జరిపి అయినా మెడికల్ సర్టిఫికెట్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సెక్టోరల్ అధికారులకు శిక్షణ

నవతెలంగాణ-వరంగల్



బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం సెక్టోరల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ లో భాగంగా శిక్షణను అంద జేస్తున్నట్లు ప్రధాన శిక్షకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 106-వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధికి చెందిన సెక్టార్ ఆఫీసర్లకు శిక్షణ అందజేసే కార్యక్రమంలో భాగంగా శిక్షకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలో మండు వేసవిలో ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబా ఎలో ఉంచాలని నీడకోసం పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు వేయించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయించాల్సిన కనీస సౌకర్యా లు గురించిన అవగాహన కల్గి ఉండాలని, ఎన్నికల నిర్వహణ దృష్ట్యా సమస్యా త్మక సున్నిత పోలింగ్ కేంద్రాలు గుర్తించడం, సంబంధిత ప్రోఫార్మాలు నింపడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణ , పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు నిర్వహిం చాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో తహ శీల్దార్ నాగేశ్వర్‌రావు మాస్టర్ ట్రైనర్లు సందీప్‌కుమార్, కనకయ్య, వాసు, నాగరాజు, శ్రావణ్, ఆర్‌బలు కీర్తన్, జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నారం దర్గా టెండర్ రూ.2.13 కోట్లు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ యాకూబ్ బాబాషావలీ దర్గాలో గురువారం రాత్రి హుండీ లెక్కింపును నిర్వహించారు. ఈనెల 6న దర్గా టెండర్ పూర్తవడంతో గత 15 రోజులుగా వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో దర్గా నిర్వహణను చేపట్టారు. కాగా హుండీల లెక్కింపులో రూ.1లక్ష 5 వేలు 15 రోజులకు గాను ఆదాయం వచ్చినట్లు వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ తెలిపారు. నేటి నుంచి దర్గా నిర్వహణను ఈ ఆర్థిక సంవత్సరంలో టెండర్ ద్వారా పొందిన షబ్బీర్ కు బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. రూ.2 కోట్ల 13 లక్షల కు దర్గా టెండర్ ఒక సంవత్సరం పాటు షబ్బీర్ నిర్వహించు కోనున్నట్లు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సూపరిండెంట్ అమీర్ అహ్మద్, ఓఎస్డి ఎండి.అసదుల్లా ఖాన్, లీగల్ ఆఫీసర్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్‌పాషా, సూపరిండెంట్ ముంతాజ్ సిబ్బంది ఆజాద్, దర్గయ్య, యాకయ్య సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో దళారుల దందా

- కమిటీ తీర్మానం ప్రకారం జరగని కొనుగోళ్లు
- మిర్చి విక్రయాల్లో రైతుల నిలువుదోపిడీ
- పథకం ప్రకారం కోల్డ్‌స్టోరేజీల బ్లాక్
- ధరతగ్గడంతో రైతులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-వరంగల్

ఆరుగాలం కష్టపడి రైతులు మిర్చి పంటలు పండించి మార్కెట్ కి తీసుకువస్తే దళారులందరు సిండికేట్‌గా మారి రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మహారాష్ట్ర, అహ్మదాబాద్ వంటి పలు రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉన్న కొంత మంది దళారులను ఏర్పాటు చేసుకొని రైతుల వద్ద కొని తమకే అమ్మాలని ఒప్పందాలు చేసుకోవడం వల్ల దళారులు రైతుల వద్ద అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుని లాభం పొందుతున్నారనే చర్చసాగుతున్నది.

కమిటీ తీర్మానం మేరకు జరగని కొనుగోళ్లు

మార్కెట్ కమిటీ తీర్మానించిన రూ.16500లు క్వింటాల్ ధర కంటే సుమారు రూ.5వేల నుంచి రూ.6 వేల తగ్గింపుధరతో దళారులు కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. విషయం తెలిసిన సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు రైతులు అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు తప్పని తిప్పలు ...

ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే కనీసం ధర లేకపోయేసరికి కోల్డ్‌స్టోరేజీలో భద్రపరచడానికి వచ్చిన రైతులకు చోటుదక్కక పోవడం వల్ల తీవ్ర మనోవేదనకు గురువుతున్న దుస్థితి నెలకొంది. కోల్డ్ స్టోరేజ్‌లను కూడా ముందస్తుగానే దళారులు బుక్ చేసుకోవడం గమనార్హం. రైతులు మార్కెట్‌కు తెచ్చిన మిర్చి బస్తాలను అమ్ముకోకుండా కోల్డ్ స్టోరేజ్ లో భద్ర పరచు కొనేదు వెళ్ళితే, అక్కడ ఖాళీలేకపోయే సరికి గంటల తరబడి కోల్డ్‌స్టోరేజీ ఎదుట నిలబడి ఎదురుచూసి మిర్చి బస్తాలను భద్రపరచుకుంటారో లేదోనని పలువురు రైతులు దిగులు పడుతున్నారు. గత ఏడాది లో మిర్చి క్వింటాల్‌కు రూ.22వేల ధరపలికింది.

కానీ ఈ ఏడాది సుమారుగా రూ.16,500లు ధర ఉన్నప్పటికీ రూ.11వేలకే కొనుగోలు చేయడానికి దళారుల సిండికేట్‌గా మారి కొనుగోళ్లు జరుపుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ అధికారులు పట్టించుకుని దళారుల దందాను నిలిపివేస్తేనే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని లేకపోతే రైతులు ఇబ్బందులు పడకతప్పదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోల్డ్ స్టోరేజ్ లకు పెరిగిన గిరాకీ...

మిర్చికి మార్కెట్‌లో ధర తగ్గడంతో రైతులందరూ భద్రపరచుకొనేందుకు కోల్డ్‌స్టోరేజీను ఆశ్రయించడంతో ఏనుమాముల మార్కెట్ పరిధిలో 12 కోల్డ్ స్టోరేజ్‌లకు బహుగిరాకీ పెరిగింది. స్టోర్‌చేసుకోవడానికి ఖాళీలేదని కోల్డ్‌స్టోరేజీ యాజమాన్యం నేరుగా రైతులకు చెప్పడంతో రైతులు మిర్చిని ఎటుతీసుకువెళ్లాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇదిలా ఉంటే కోల్డ్‌స్టోరేజీలో మిర్చిబస్తా స్టోరేజ్ చేసుకుంటే 6 నెలలకు గతంలో రెండు రూ.150 ఉండేది. కానీ ఈఏడాది రూ.200లకు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పెంచారు. రైతులకు మరింత ఖర్చు పెరుగు తుందని రైతుల అవేధన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ దళారుల వల్ల కోల్డ్ స్టోరేజీని ముందస్తుగా బుక్‌చేసుకోవడంతో రైతులు అతి తక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు చెబుతున్నారు. ఆరుగాలం కష్టపడి పెట్టుబడిపెట్టి మిర్చిపండిస్తే మార్కెట్లో మాత్రం దళారుల మాయజాలంతో రైతులు మోసపోక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని దళారులు దందాను అరికడితేనే రైతుల బతుకులు బాగుపడతాయని పలువురు రైతులు చెప్తున్నారు

పెట్టుబడి వచ్చేలా లేదు : రాజన్న, మదన్నపేట రైతు



వరంగల్ జిల్లా మాదన్నపేట నివాసిని ఐదెకరా ల్లో మిర్చి పంట సాగుచేసిన ఎకరానికి రూ. 1.50 లక్షల పెట్టుబడి పెట్టిన, దళారుల సిండికేట్ అయి మిర్చిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. స్టోరేజీలో పెడతామంటే ఖాళీ లేదనిచెప్తున్నారు. ఈ ఏడాది మిర్చిపంట ధర తగ్గడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. కనీసం పెట్టుబడి వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది : చింతల శ్రీను, ఇసిపేట



ధర తక్కువగా ఉండటంతో కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చిని భద్రపరిచేందుకు అర్ధరాత్రి 12 గంటల నుండి కోల్డ్ స్టోరేజీ దగ్గరనే ఉన్నాము. మిర్చిని భద్రపరచు కుంటారో లేదో తెలియడం లేదు. మిర్చికి క్వింటాల్‌కు రూ.16,500 ధరఉంటే దళారులు మాత్రం రూ.11వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్ ల యాజమాన్యంతో ముందుస్తుగా దళారులు బుక్ చేసుకోవడం వల్ల రైతులు తెచ్చిన మిర్చిబస్తాలను దాచి పెట్టుకోవడం లేదు. అడ్డగోలుగా మిర్చినీ తక్కువ ధరకు అమ్మేటట్లు దళారులు చేస్తున్నారు.

మిర్చిని మళ్లీ ఇంటికే తీసుకువెళతా : వడ్డెర గట్టయ్య జంగుపెల్లి రైతు



భూపాలపల్లి జిల్లా ములుగు ఘనపూర్ జంగుపల్లి నివాసిని నాలుగు ఎకరాలలో మిర్చి తోటపెట్టిన, ధర పూర్తిగా తగ్గడంతో కోల్డ్ స్టోరేజీలను ఆశ్రయించాల్సి వస్తుంది. కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకోకపోతే మళ్లీ ఇంటికి తీసుకుపోవాల్సి వస్తుంది. పెట్టిన పెట్టుబడి వచ్చేటట్లు లేదు. మిర్చితోటకు పురుగు మందుల ధరలు ఎక్కువ ఉండడంతో పెట్టుబడి ఎక్కువవుతుంది మిర్చి ధర తగ్గడంతో అమ్ముకో లేక ఇంటికి తీసుక పోతామెమో అంతా గందరగోళంగా ఉంది.

వైద్య కళాశాలలో పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-నర్సంపేట

ఈ యేడాది నుంచే వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభమయ్యేందుకు పనులను వేగవంతంగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పాకాల రోడ్డులోని సర్వాపురంలో నిర్మిస్తున్న జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పనుల పురోగతిని కళాశాలలో మౌళిక సదుపాయాల ఏర్పాటును ఇంజనీరు అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే వైద్య కళాశాల తరగతులను ప్రారంభించడానికి తగిన గదుల నిర్మాణం, ఫర్నిచర్ పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, టీఎస్ఎంఐడీసీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజగోపాల్, తహసిల్దార్ విశ్వప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెండ్ పీ.గోపాల్, ఆర్ఎంవో మనోజ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

పార్లమెంటరీ ఎన్నికల నియమావళి అనుగుణంగా చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులను సమర్థవంతంగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారి వద్ద చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. లోక్ సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి డబ్బు, మద్యం అక్రమ రవాణాను అరికట్టడానికి చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీమ్‌లను, 9 వీడియో వ్యూవింగ్ టీమ్‌లను నియమాకం చేశామన్నారు.

నియోజకవర్గంలో 3 బృందాలు ఈ ఎన్నికల విధులను నిర్వర్తిస్తారని తెలిపారు. నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లను, ఈవీఎం గోదాములను సందర్శించారు. ఏసీపీ వీ.కిరణ్ కుమార్‌ను భద్రత చర్యలపై ఆరా తీశారు. పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పామాయిల్ తోటలో పూత వెంటనే తొలగించాలి

- ఎరువుల యాజమాన్యం చేపట్టాలి : 'నవతెలంగాణ'తో ఉద్యాన సహాయ సంచాలకులు ఆర్.శ్రీనివాసరావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పామాయిల్ తోటల పెంపకంలో భాగంగా తొలుత వచ్చే పూతను వెంటవెంటనే తొలగించాలని తద్వారా చెట్లు మంచిగా ఎదిగి అధిక దిగుబడినిస్తుందని వరంగల్, హన్మకొండ జిల్లాల ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పామాయిల్ తోటల సాగులో అంతర్‌పంటలు, చీడ పీడల నివారణ, ఎరువుల యాజమాన్యంపై రైతులకు సలహాలు, సూచనలిచ్చారు. ఏవి చేయాలో, ఏవి చేయకూడదో ఆయన ఇంటర్వ్యూలో సమగ్రంగా వివరించారు. పామాయిల్ తోటల యాజమాన్యం మెలుకువలను ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

నవతెలంగాణ ప్రతినిధి : వరంగల్, హన్మకొండ జిల్లాలో ఎన్ని ఎకరాల్లో పామాయిల్ తోటలను సాగు చేస్తున్నారు ?

ఆర్.శ్రీనివాసరావు : ఈ రెండు జిల్లాల్లో గత ఏడాది నుండి పామాయిల్ తోటల సాగు ప్రారంభించడం జరిగింది. సుమారు 7 వేల 20 ఎకరాల్లో ప్రస్తుతం పామాయిల్ సాగును రైతులు చేపట్టారు. గత ఏడాది వరంగల్ జిల్లాలో 2,100 ఎకరాలు, హన్మకొండ జిల్లాలో 1,105 ఎకరాలు, ఈ ఏడాది వరంగల్ జిల్లాలో 2,650 ఎకరాలు, హన్మకొండ జిల్లాలో 1,165 ఎకరాల్లో పామాయిల్ తోటలను సాగు చేస్తున్నారు.

నవతెలంగాణ ప్రతినిధి : తోటలో తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలేమిటీ ?

ఆర్. శ్రీనివాసరావు : పామాయిల్ తోటల్లో అధిక దిగుబడి రావడానికి తొలుత వచ్చిన పూతను వెంటవెంటనే తొలగించాలి. ఆలస్యమైతే పూత తొలగించడం కష్టమవుతుంది. పూతతొలగించకపోతే చెట్టుఎదుగుదల వుండదు. మూడేళ్ల తరువాత ఆశించిన దిగుబడి రాదు. పూత వెంటవెంటనే తొలగిస్తే 3 ఏళ్ల తరువాత ఆశించిన దిగుబడి వస్తుంది. 1 ఎకరాకు 3 టన్నుల దిగుబడి 4వ ఏడాదిలో వస్తుంది. 6-7 టన్నుల దిగుబడి 5వ ఏటా వస్తుంది. 8-9 టన్నుల దిగుబడి 6వ ఏటా వస్తుంది. 7వ ఏడాది అనంతరం 10 టన్నులకుపైగా దిగుబడి వస్తుంది.

నవతెలంగాణ ప్రతినిధి : పామాయిల్ తోటల్లో మరింత దిగుబడి సాధించడానికి చేపట్టాల్సిన చర్యలు ఏమిటీ ?

ఆర్. శ్రీనివాసరావు : 3 ఏళ్లలోపు పామాయిల్ మొక్కల ఆకులను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకూడదు. ఆకులు తొలగించడం వల్ల దిగుబడి ఆలస్యమవుతుంది.



నవతెలంగాణ ప్రతినిధి : పామాయిల్ తోటల్లో అంతరపంటల సాగు, లాభాలు, నష్టాలను వివరించండి ?

ఆర్. శ్రీనివాసరావు : మొదటి రెండేళ్లలో పామాయిల్ తోటల్లో అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. కాని చెట్టు ఆకుల వద్ద కొంత స్థలాన్ని వదిలివేసి మాత్రమే అంతర పంటలను సాగు చేయాలి. అంతర పంటల కోసం మొదల్ల వద్ద నాగలితో దున్నరాదు. ఒకవేళ మొదల్ల వద్ద నాగలితో దున్నితే చెట్టు వేర్లు తెగిపోయి 4వ ఏడాది ఆశించిన దిగుబడి రాదు.

నవతెలంగాణ ప్రతినిధి : పామాయిల్ తోటల్లో వస్తున్న చీడ, పీడలు నియంత్రణ చర్యలు ఏమిటీ ?

ఆర్. శ్రీనివాసరావు : గత ఏడాది పామాయిల్ తోటలు సాగు చేస్తున్న రైతులకు, ఈ ఏడాది పామాయిల్ తోటలు సాగు చేస్తున్న రైతులకు మొదటి ఏడాది కొమ్ము పురుగు సంక్రమించడం జరుగుతుంది. మొదటి ఏడాది మాత్రమే ఈ పురుగు వచ్చే అవకాశముంది. తరువాత ఈ పురుగు ఆశించదు. కొమ్ము పురుగు పామాయిల్ మొక్కలు లేత దశలోనే ఈ పురుగు ఆశిస్తుంది. 'లామ్డా' అనే మందును మొవ్వులో, చెట్టు మొదలు చుట్టు కాండం తడిచే విధంగా నెలకోసారి పిచికారి చేస్తే ఈ పురుగును నియంత్రించవచ్చు. కొన్ని సందర్భాల్లో మొవ్వ కుళ్ల తెగులు వచ్చే అవకాశాలు కూడా వుంటాయి. మొవ్వ కుళ్ల తెగులు ఆశిస్తే 'బావిస్టిన్' మందును లీటరు నీటిలో 1 గ్రాము కలిపి మొవ్వులో పోయాలి.

నవతెలంగాణ ప్రతినిధి : తోటల్లో ఎరువుల యాజమాన్యం ఎలా వుండాలి ?

ఆర్. శ్రీనివాసరావు : పామాయిల్ తోటలు ఎదుగుదల సక్రమంగా వుండాలంటే బోరాన్ మరియు మెగ్నీషియం సల్ఫేట్ ప్రతి 3 నెలలకోమారు తగు మోతాదులో తప్పనిసరిగా వాడాలి. దీని వల్ల చెట్టు ఎదుగుదల సంక్రమంగా వుండి అధిక దిగుబడి రావడానికి అవకాశముంటుంది.

మొదలైన రాజకీయ యుద్ధ వాతావరణం

- ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం
- ఆర్డీఓను కలిసిన మండల ఎంపీటీసీలు

నవతెలంగాణ-సంగెం



మండలంలో రాజకీయ యుద్ధ వాతావరణం మొదలైంది. జిల్లాలో రాజకీయపు సమీకరణాలకు ఆజ్యంపోసే మండలం కావడంతో ఎన్నికల తర్వాత రాజకీయ వాతావరణం వేడెక్కింది. గతచరిత్రలో ఎన్నికల సమయంలో హేమాహేమీలతో ప్రాదేశిక ఎన్నికలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అనం తరం రాజకీయ పరిణామాలకు కేంద్ర బిందువైంది. అదేక్రమంలో శుక్రవారం సంగెం ఎంపిపి కందకట్ల కళావతిపై మండల ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానాన్ని వరంగల్ ఆర్డీఓ సీదం దత్తుకు అందజేశారు. మండలంలో బీఆర్ఎస్‌కు 12 ఎంపీటీసీ స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 2 ఎంపీటీసీ స్థానాలు ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కందగట్ల కళావతిని ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఎంపీపీ పార్టీకి నష్టం వాటిల్లే కార్యక్రమాలు చేస్తున్నందున ఆమెపై బీఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాసాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో కొనసాగుతూ పదవులు అనుభవిస్తూ పార్టీకి ద్రోహం చేస్తూ వేరే పార్టీలో చేరుతున్న తరుణంలో ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. అవకాశం కల్పిస్తే పార్టీకి ద్రోహం చేసే క్రమంలో ఆ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మా నాయకులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేము కొనసాగుతామని స్పష్టం చేశారు. మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ఎవరు ఇలాంటి నమ్మక ద్రోహుల మాటలువిని మోసపోవద్దని, పార్టీ మారవద్దని కోరారు.

ఆర్డీఓను కలిసిన వారిలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి సారంగ పాణి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య ఎంపిటిసిలు గుగులోతు వీరమ్మ, రంగరాజు నరసింహస్వామి, సుతారి బాలకృష్ణ, మెట్టుపల్లి మల్లయ్య, అడ్డగట్ల దుర్గారావు, కట్ల సుమలత, గాయపు ప్రచూర్ణ, కొనకటి రాణి, గుగులోతు పద్మ బొమ్మ పావని, కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ తదితరులు ఉన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో కొలువుదీరి న శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు.ఇతర గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలందరు కళ్యాణం వీక్షించేలా కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కసివొజ్జల శివకృష్ణాచార్యులు, శంకరాశాస్త్రి, గురుబ్రహ్మచార్య, నాగరాజు, రణధీర్, కౌశిక్, నితిన్, సాయిశర్మ, ఎంపీటీసీ గుండాల మహేందర్, మాజీ సర్పంచ్ వెల్దే సుజాత-సారంగం,మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహారావు లు, గ్రామస్తులు ఉప్పుల రఘుపతి,మండల అనిల్, గంధం నాగరాజు, ఎడ్ల నరేందర్‌రెడ్డి, మల్లేశం, ఇసంపల్లి రాజు,ఠాగూర్ సిద్ధు, నూనె చిరంజీవి, మహిళా మండలి, నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ 23వ వార్షికోత్సవం



నవతెలంగాణ-హన్మకొండ

బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ 23 మార్చి 2024న 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం 23వ వ్యవస్థాపక దినోత్సవం హనుమకొండ బాలసముద్రంలో బీఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లో ఘనంగా జరిగింది. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఆధర్వంలో యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.సంజు, ఆంజనేయులు. శ్రీనివాస్, ప్రసాద్ రమేశ్, మహిళ నాయకులు మాట్లాడుతూ యూనియన్, బిఎస్ఎన్ఎల్ కార్మికుల మెజారిటీ గుర్తింపు పొందిన యూనియన్, 22 మార్చి 2001న విశాఖపట్నం ఏపీలో జరిగిన 8 టెలికాం యూనియన్ల జాతీయ సదస్సులో కామ్రేడ్ ఇ. బాలానందన్, సీఐటీయూ అధ్యక్షుడు భారతదేశం చూసిన గొప్ప కార్మికవర్గ నాయకులలో ఒకరు ఆరంభంలో దాదాపు 60 వేల మంది కార్మికులతో ప్రారంభమైనప్పటికీ బీఎస్ఎన్ఎల్‌లో లక్ష మందికి పైగా కార్మికులతో అతిపెద్ద యూనియన్‌గా ఎదిగిందన్నారు.

కానీ ఇప్పటివరకు బీఎస్ఎన్ఎల్ సంస్థలో కొత్త రిక్రూట్‌మెంట్ లేదని ప్రతి సంవత్సరం వేలాది మంది పదవీ విరమణ చేస్తున్న వారి భర్తీ కావడం లేదని అన్నారు. అయిన ప్పటికీ , బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలో అన్నీ స్థాయిలో అంకితం భావంతో పనిచేసిన నాయకత్వం ఐక్యకార్యాచరణం వల్లనే, కొత్త సభ్యులను చేర్పించడం సాధ్యమైందన్నారు. బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ విడిగా గుర్తింపు పొందిన యూనియన్‌గా, అలాగే ఇతర యూనియన్‌లతో కలిసి, ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లు, కేంద్ర ప్రభుత్వం, ఎన్ డి ఏ మరియు యూపీఏ రెండింటినీ, బిఎస్ఎన్ఎల్‌ను ప్రైవేట్ పరం కాకుండా నేటికీ 100 శాతం ప్రభుత్వరంగ సంస్థగా నిలబడిందని జాయింట్ ఫోరమ్ ఆఫ్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఏర్పాటుకు చొరవ తీసుకున్నామన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయని ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నిర్ణయాలు ఓడిపోయాయన్నారు.

చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్‌ను శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం చెక్ పోస్ట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనాన్ని చెక్‌చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంగించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవిన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, నడికూడ తహసిల్దార్ జి.నాగరాజు, పరకాల తహసీల్దార్ ఏవి భాస్కర్, నడికూడ ఎంపీడీవో సి హెచ్. శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించండి

నవతెలంగాణ-హనుమకొండ



కేంద్రంలోని మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యవర్గ సమావేశం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సి పి ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి హాజరై మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని అదేవిధంగా మతోన్మాద రాజకీయాలు చేస్తూ ఐక్యంగా ఉన్న కార్మికవర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తుందని ఈ దేశంలోని ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా రాష్ట్రాల్లో ఉన్న హక్కులన్నీ హరిస్తూ రాష్ట్రాలకు రావలసిన వాటాలన్నీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల 44 కోడ్లను 4 కోడ్‌లుగా విభజన చేసి కార్మిక హక్కులు అడగకుండా వారి శ్రమ దోపిడీ చేసుకునే విధంగా యజమానులకు అనుకూలంగా వ్యరిస్తున్నారని భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ఆరాటపడుతున్నారని అందుకోసమే కార్మిక వర్గం ఈసారి ఎన్నికలలో బిజెపిని అధికారంలోకి రాకుండా కార్మిక వర్గం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఎఐటియుసి , జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి, నేదునూరి రాజమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రాంమూర్తి, గుంటి రాజేందర్,అంకార్ అశోక్, కర్రే లక్ష్మణ్, బత్తిని సదానందం, ఆదరి రమేష్, ఇల్లందుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

అంగడి వేలం రూ.8.11 లక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం శుక్రవారం అంగడి వేలం పాట ను ఎంపిఓ పాక శ్రీనివాసులు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఐదుగురు వేలంపాటలో పాల్గొనగా నర్సంపేటకు చెందిన పాలకుర్తి ప్రభాకర్ రూ.8.11లక్షలకు వేలందక్కించుకున్నారు. ఈ అంగడి తైబజార్ లో వసూలు చేయు అధికారం 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ రూములకు సరైన వేలంపాటదారులు రానందున ఈనెల 28కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో ఎం.శంకర్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఎంపిటిసి లు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన ఆర్టీఐ నాయకులు


నవతెలంగాణ-వరంగల్



ఆర్టీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి డైరీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అమీర్ ఖాన్, జనగాం జిల్లా ప్రెసిడెంట్ భూక్య లక్‌పతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుల చేరిక

నవతెలంగాణ-సంగెం



బిక్కోజి నాయక్ తండ, తూర్పుతండా, సపవత్‌తండా, గుడితండా నుండి బిఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిక్కోజి నాయక్ తండాకు చెందిన వంశీ నాయక్, మాజీ వార్డు సభ్యులు భూక్య రాజు, బానోతు బిచ్చ, భూక్య వీరన్న, గుగులోతు తిరుపతి, అభిలాష్, చంటి, రవి, సుమన్, సక్క, శ్రీను, బిజెపి నుండి గుగులోతు రవీందర్, దాదాపు 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే రేవూరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గన్నోజు శ్రీనివాసాచారి, పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, నాయకులు గుగులోతు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-నెక్కొండ



ముదిరాజ్ సంఘం ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించడంపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి ముదిరాజ్ సంఘం నాయకులు నెక్కొండలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆర్థిక అభివద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

- విద్యార్థులతో పాఠాలు చదివించిన కలెక్టర్
- 18 ఏళ్ల నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యార్థులతో పాఠాలను చదివించారు. పాఠశాల ప్రాంగణాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ మండలంలోని శాయంపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌లు 309, 310, మైలారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లు 303, 304 లను సందర్శించి పరిశీలించారు. శాయంపేట జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో తరగతి గదిలోకివెళ్లి విద్యార్థులతో పాఠాలను చదివించారు. మధ్యాహ్న భోజనం సరిగా వండి పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అక్కడే ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మామిడి తిరుపతమ్మ, సభ్యురాలు నామాల శ్రీలత పాఠశాలలో సాంఘిక, గణితం టీచర్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. హెచ్ఎం శ్రీలత ఈ విషయాన్ని ఎంఈఓ, డీఈవో దష్టికి తీసుకెళ్లామని పాఠశాలలో పనిచేస్తున్న హిందీ టీచర్ కిరణ్మయి సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్ పై పట్టు ఉండడంతో సాంఘిక శాస్త్రం తరగతులు తీసుకుంటున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాక పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాల గోడలపై విద్యార్థులు పెయింటింగ్ విషయం తెలుసుకున్న కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నాటికి 18 ఏళ్ల నిండేవారిని ఓటరుగా నమోదుచేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో 85 ఏండ్లు పైబడిన వారికి హోం ఓటింగ్ చేయించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రానికి ర్యాంపు సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం ఎక్కడ వండుతున్నారని హెచ్ఎంను ప్రశ్నించగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల ఇంటి వద్దనే వంట చేసుకుని తీసుకొని వస్తున్నారని, నాణ్యమైన భోజనం పెడుతున్నారని హెచ్ఎం చెప్పారు. మైలారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణి చంద్ర, ఎంఆర్ఐ శరత్‌కుమార్, ఏఆర్ఐ హుస్సేన్, ఏఎస్ఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీహరికి గుణపాఠం చెప్పాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-హన్మకొండ

గత 40 ఏళ్ల రాజకీయంగా మాదిగ జాతిని వాడుకుని ఎమ్మెల్యే స్థాయి నుండి ఉపముఖ్య మంత్రిస్థాయి వరకు ఎరిగిన కడియం శ్రీహరి మాదిగ జాతికి తీవ్ర అన్యాయం చేస్తున్నాడని రాజకీయంగా మాదిగలను ఎదగనీయకుండా కుట్ర చేస్తున్నాడని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి తగినబుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మందకృష్ణ మాదిగ మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్ బిడ్డగా వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడుతానని ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నది కడియం శ్రీహరి అని 40 ఏళ్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరి మాదిగ అని చెప్తూ రాజకీయంగా ఎదుగుతూ వచ్చారని మాదిగ సామాజివర్గానికి చెందిన రాజకీయ నాయకులను వాడుకుంటూ ఈ స్థాయికి వచ్చారని ఇప్పటివరకు ఏ ఒక్క మాదిగ బిడ్డను కడియం శ్రీహరి ఎదగనివ్వలేదని ఆరోపించారు. తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో అతని రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన టీడీపీ నుండి నుండి నేటి బీఆర్ఎస్ వరకు ఒక్క మాదిగను ఎదగనివ్వలేదని అతని కుట్రలో వరంగల్ జిల్లాలో ప్రధానంగా ముగ్గురు మాదిగలు బలయ్యారని ఆరోపించారు. అందులో ప్రధానంగా తాటికొండ రాజయ్య బలయ్యాడని అతని ఎదుగుదలకు కడియం పాత్ర ఏమీలేదని ఆయన ఎమ్మార్పీఎస్‌తో రాజకీయ నాయకుడిగా ఎదిగాడని అతను ముందుగా ఎమ్మార్పీఎస్‌లో జిల్లా కో-కన్వీనర్‌గా ఉన్న సమయంలో నాతో స్వయంగా ఆయన నాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతానని అనగానే మేమే ప్రోత్సహించి పంపించామని కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న ఆ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళింది కడియం శ్రీహరి కన్నా ముందు రాజయ్య అని అన్నారు. కానీ ఇద్దరు వేరువేరుగా పోటీ చేసినపుడు రాజయ్య గెలిచి ఆయన డిప్యూటీ సీఎంగా ఎదిగాడు కానీ ఆరు నెలలు తిరగక ముందే ఎంపిగా ఉన్న కడియం రాజయ్య మీద లేనిపోని ఆరోపణలు చేసి బర్తరఫ్ చేయడంలో కడియం పాత్ర పోషించాడని డిప్యూటీ సీఎంగా ఉన్న రాజయ్యను భర్తరఫ్ చేయించి తాను డిప్యూటీ సీఎంగా ఎదిగాడని గుర్తు చేశారు.

ఇప్పుడు కూడా మళ్లీ గత ఎన్నికల్లో కూడా రాజయ్యకు ఎమ్మెల్యే సీటు రాకుండా చేశాడని అన్నారు. కడియం శ్రీహరికి 2028 వరకు ఎమ్మెల్సీ పదవీకాలం ఉన్నా రాజయ్యకు మళ్లీ ఎమ్మెల్యేగా టికెట్ రాకుండా చేసి ఇప్పుడు ఆయనే మళ్లీ ఎమ్మెల్యే అయ్యాడని తెలిపారు. ఇక అరూరి రమేష్ రాజకీయ ఎదుగుదలలో కూడా కడియం పాత్ర ఏమీ లేదని ప్రజారాజ్యం పార్టీ లో ఉన్న ఆయన కేసీఆర్ పిలుపుతో నాటి టీఆర్ఎస్‌లో చేరడని కానీ గత ఎన్నికల్లో కూడా అరూరి ఓడిపోవడానికి కూడా కడియం ప్రధాన పాత్ర పోషించాడని ఆరోపించారు. ఈసారి ఆరూరి గెలిస్తే కేసీఆర్ తప్పకుండా ఆయనకు మంత్రి పదవి ఇస్తాడని తెలిసి కొందరు దొరలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న తన మంది మార్బలంతో ఆరూరి రమేష్ ను ఓడించాడని ఆరోపించారు. ఇప్పుడు తాజాగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడ వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పసునూరి దయాకర్‌కు టికెట్ రాకుండా కడియం శ్రీహరి అడ్డుపడి తన కూతురు కావ్యకు టికెట్ ఇప్పించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మిగతా సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్, బీజేపీలో చేరుతున్నా కాని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పార్టీ మారలేదని ఎప్పుడైతే టికెట్ ఖరారు చేశారో అప్పుడు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళాడని తెలిపారు. కాబట్టి యావత్ వరంగల్ జిల్లా మాదిగ జాతి కడియం కూతురుకు ఓటు వేయకుండా కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పాలని కోరారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ జాతికి, రిజర్వేషన్ కు అనుకూలంగా ఉన్న నరేంద్ర మోడీ బీజేపీకి మాదిగ జాతి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గత ఎన్నికల్లో 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు గెలిచినా ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదని కానీ దేశంలో మాదిగ ఎంపీలకు మంత్రి పదవులు ఇచ్చిన మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సుకుమార్, నాయకులు మంద కుమార్, వేల్పుల సూరన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన వరంగల్ సీపీ

నవతెలంగాణ-ఆత్మకూరు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కటాక్షపూర్ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా శుక్రవా రం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ రిజిస్టర్ ను పరిశీలించారు. స్థానిక సీఐ క్రాంతి కుమార్ తో మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌లో విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సీఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని పులిగిల్ల, చర్లపల్లి, నార్లాపూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు జి.నాగరాజు, ఏవి భాస్కర్, ఎంఆర్ఐ లావుడియా హేమా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన గోడను తొలగించాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల భవనం పై నిర్మించిన పారాఫీట్ వాల్ (పిట్టగోడ) పగుళ్ల బారిన పడి కూలడానికి సిద్ధంగా ఉందని, వెంటనే దానిని తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మామిడి తిరుపతమ్మ, సభ్యురాలు నామనీ శ్రీలత తెలిపారు. శుక్రవారం వారు పాఠశాలలను సందర్శించగా పాఠశాల భవనం రెండవ అంతస్తుపై నిర్మించిన పిట్టగోడ పగుళ్ల బారినబడి కూలడానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక హెచ్ఎం శ్రీలతకు తెలియజేసినట్లు వారు తెలిపారు. పోలింగ్ బూత్‌ల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

అభివృద్ధే లక్ష్యం : బోయినపల్లి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అని మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి మీదుగా జాతీయా రహదారి తెచ్చిన ఘనత తనదే అని తెలిపారు. వేయి కోట్లతో కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చాడు ? కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా బండి సంజయ్ నయాపైసా నిధులు తేలేదు. కరీంనగర్ కు రైల్వేలైన్ తీసుకొచ్చాను. జాతీయ రహదారుల కోసం పార్లమెంట్ లో గళమెత్తాను, తీసుకొచ్చానన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకష్ణారావు, జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ బాబు, ఎంపీపీ స్వప్న సుదర్శన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్, వైస్ ఎంపీపీ నగేష్, నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నర్సరీకి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి నర్సరీ యందు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ గుండె బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కానిపర్తి, దేశరాజా పల్లి, కన్నూరు, గుండేడు, మర్రిపల్లిగూడెం, వంగపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల నర్సరీలను, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నర్సరీ యందు మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రతి నర్సరీ నందు వందశాతం జర్మినేషన్ ఉండే విధంగా చూడాలని, గృహ అవసరాల నిమిత్తము పెంచే పూల, పండ్ల మొక్కలతోపాటు రోడ్డుకి ఇరువైపుల నాటే ముక్కలు కూడా తప్పనిసరిగా పెంచాలన్నారు. ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు తప్పనిసరిగా నర్సరీలను పరిశీలించాలని,ప్రతినర్సరీ దగ్గర తప్పనిసరిగా విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు చేసి ఆ రిజిస్టర్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో కనీసము 100 మంది కూలీలకు పని కల్పించాలని, ఉదయము 7 గంటలకే గ్రామంలో ఉపాధిహామీ పని ప్రారంభించి కనీస వేతనం రూ.272 పని చేసే విధంగా వాళ్లకు కొలతలు మార్కవుట్ రూపంలో ఇచ్చి కూలీలను ప్రోత్సహించి అధిక వేతనం పొందే విధంగా చేయాలని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రతి గ్రామంలో తప్పనిసరిగా 250 మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర, సాంకేతిక సహాయకులు, ఏపీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెద్ద పూర్ సబ్ స్టేషన్లలో 11 కేవీ ఫీడర్ మెయింటెనెన్స్ ఉన్న కారణంగా శనివారం మండలంలోని అక్కంపేట గ్రామంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్ తెలిపారు.

కడియం కావ్యను కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పర్వతగిరి మాజీ జెడ్పిటిసి మాదాసి శైలజ సుధాకర్ శుక్రవారం హనుమకొండ నివాసంలోని వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, చిలువేరు కిరణ్, చిలువేరు పవన్, రాపాక రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులను వ్యాధుల నుండి రక్షించుకోవాలి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి,గొల్లపల్లి గ్రామాల్లో పశువుల్లో సంక్రమించే గాలికుంటు వ్యాధినివారణ టీకాలు శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు మాట్లాడుతూ గాలికుం టు వ్యాధి సోకినట్లయితే పశువుల్లో మూతి భాగంలో పుల్లు తయారవడం, మేత మందగించడం, జ్వరంరావడం, కాళ్ల కుంటడంతో పాటు పాల దిగుబడి పడిపో తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు, కమలాకర్, బాబు, జితేందర్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌పీఎల్ సెషన్-2 ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

నర్సంపేట : ఎస్‌పీఎల్ సెషన్-2 ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని సర్వాపురంలోని మైదానంలో నర్సంపేట, చంద్రుగొండ జట్టుల నడుమ పోటీని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, నాయకులు తుమ్మలపెల్లి సందీప్,పంబి వంశీ, చిప్ప నాగ, కోల చరణ్ రాజ్, బిట్ల మనోహర్, అప్పాల శ్రీకాంత్, ఎస్కే షఫిక్, కొప్పు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం శుక్రవారం పడిదెల సరోజన స్వామిరావు కుమారుడు శ్రీధర్ రావు-రాజన్య దంపతులు వడ్లకొండ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం రూ.50,116లు మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ కు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంతో పాటు నర్సక్కపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు 11 కేవి కరెంటు లైన్ ను ఆనుకొని ఉన్న చెట్లను తొలగించి మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ సమయంలో విద్యుత్ ను నిలిపివేయడం జరుగుతుందని నడికూడ ఏఈ విశ్వ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వధూవరులకు వ్యకాస రాష్ట్ర కార్యవర్గం ఆశీర్వాదం

నవతెలంగాణ-దేవరుప్పుల



సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ ఏకైక కుమారుడు క్రాంతి-సౌమ్యల వివాహ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. వ్యవ సాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి బి.వెంకట్, ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రాసద్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యుడు రాయపర్తి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, రిటైర్డ్ ఆర్మీ డాక్టర్ కల్నల్ బిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం నాయకులు పాండు కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉప్పల్లోజు బ్రహ్మాచారికి తెలుగు లిటరసీలో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన గౌరవంగా సన్మా నించారు. కార్యక్రమంలో బచ్చ న్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, నల్లగొని పుష్ప-బాలకిషన్, బచ్చన్నపేట టౌన్ ఉపాధ్యక్షులు కవ్వం రాజురెడ్డి, గంధమల్ల కిష్టయ్య, లక్కరసు వెంకటేశం, కోశాధికారి మిన్నలపురం సిద్దులు, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనువాసు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు యుసుబ్, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరెడ్డి, వలబోజు భాస్కరాచారి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల అస్వస్థతకు
కారకులపై చర్యలు తీసుకోవాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మబిక్షం

నవతెలంగాణ-జనగామ

గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షంతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు గురువారం రాత్రి అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను సంబంధిత హాస్టల్ అధికారులు స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినిల అస్వస్థతకు కారణం, తిన్న ఆహారమేనని డాక్టర్లు ప్రాథమికంగా తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ బిక్ష మాట్లాడుతూ హాస్టల్ లో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువైందని అన్నారు. విద్యార్థుల అస్వస్థతకు హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ యజమాని లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ పాల్గొన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు.

ఘనంగా బుగులు వెంకటేశ్వరుని కల్యాణం
పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



చిల్పూర్‌గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ బుగులు వెంకటే శ్వరుడి తిరుకళ్యాణ మహో త్సవం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ తరపున ము త్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు స్వామివారికి సమ ర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహో త్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఘనంగా నిర్వహించిన లోకనాయకుడు వెంకటేశ్వరుడి కళ్యాణం ఆద్యంతం, ఆధ్యాత్మిక ప్రభంజనంలో ముంచెత్తాయి. శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, చిర్ర నాగరాజు, రాజన్ బాబు, స్వామి నాయక్, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, ఎంపిటిసి లు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, సంజీవ నాయక్, మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తా
కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలుస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. కాంగ్రెస్ నాయకులు సాంబారు శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోగా శుక్రవారం ఇందిర సూచన మేరకు తన కుమారుడు ఇమాన్యుల్ రాజు, పార్టీ శ్రేణులతో కలిసి శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, సీనియర్ నాయకులు నారగోని పద్మ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

బెల్లయ్య నాయక్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-రఘునాథపల్లి



గిరిజన ఫైనాన్స్ కార్పొ రేషన్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ ను శుక్ర వారం హైద రాబాదులో మర్యాద పూర్వకంగా స్థానిక నాయ కులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బెల్లయ్య నాయక్‌ను కలిసి వారిలో జిల్లా నాయకులు రాపోలు రామ్మూర్తి, కేతావత్ హర్యానాయక్, కడారి నగేష్, తరుణ్‌కుమార్ ఉన్నారు.

'శ్రీధర్‌రావు' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్, శాశ్వతదాత, భారత రాష్ట్ర సమితి నియో జకవర్గ నాయ కులు పొట్లపల్లి శ్రీధర్ రావు జన్మధిన వేడు కలు మండ లంలోని పల్లగుట్ట గ్రా మంలో శుక్రవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయాలనే తపన కలిగిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఆలయ చైర్మన్‌గా అనేక అభివద్ధి పనుల్ని పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండి, గ్రామాభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ అమరవీరుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జరుపుల నరేష్‌నాయక్ కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సమయం కోసం నిరీక్షిస్తున్నామని, తెలంగాణా అమరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వెంటనే సీఎం రేవంత్ స్పందించి రూ.25వేల పెన్షన్‌తో పాటు 250 గజాల స్థలం, జిల్లా కేంద్రంలో ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ప్రభుత్వ భూములపై పట్టింపేది ?

అన్యాక్రాంతమవుతున్న అటవీ సంపద
పట్టించుకోని అధికార యంత్రాంగం
ఇప్పటికైనా స్పందించాలని ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలో ప్రభుత్వ భూమి కనబడితే చాలు నాయకులు, డబ్బు ఉన్నవాళ్లు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వారికి ఇష్టమొచ్చినట్టు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేయడం, వారి వ్యాపారాల కోసం వాడుకుంటూ లక్షలాది రూపాయలను గడిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనంతటికీ ప్రజాప్రతినిధుల అండదండలే కారణమని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తుండటం గమనార్హం. అయితే ప్రభుత్వ భూముల కబ్జాలు, భూములను అక్రమంగా వాడుకోవడాన్ని నిలువరించాల్సి అధికార యంత్రం చోద్యం చూడటాన్ని బట్టి చూస్తే ఆక్రమణదారులు, అధికారులు కుమ్మక్కై వాటాలు పంచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతున్నట్టుగా ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఇలాంటి విషయాలపై ఎవరైన ప్రశ్నిస్తే వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలోని 107 సర్వే నెంబర్‌లో గల 13ఎకరాల18గుంటలు ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమిలో కొంతమంది అక్రమంగా సాగు చేసుకోవడంతో పాటు మరి కొంత మంది పలు వక్ష సంపదను నరకడం, బండనుతో అక్రమ వ్యాపారం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇంతా జరుగుతున్నా రెవెన్యూ అధికారులుగానీ, ఫారెస్టు అధికారులు గానీ, మైనింగ్ అధికారులు గానీ ఇక్కడికి వచ్చిన పాపాన లేదు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా వ్యాపారం చేస్తున్నారనే విషయంపై గ్రామానికి చెందిన ఒకరు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు అధికారులు చర్యలు చేపట్టకపోవడాన్ని చూస్తే అధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి గొడుతున్నారా అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయారలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిలో వృక్ష సంపద, అక్రమ సాగు విషయం మా దృష్టికి రాలేదు : విశాలాక్షి (తహసీల్దార్, బచ్చన్నపేట)



బసిరెడ్డిపల్లి గ్రామంలోని 106,107 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో అక్రమ సాగు విషయం మా దృష్టికి రాలేదు. గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్టు ఆ గ్రామానికి చెందిన ప్రజలు తెలిపారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ భూమిని పరిశీలించి అక్రమ సాగుదారులపై చర్యలు తీసుకుంటాం. వృక్ష సంపదపైన కూడా పరిశీలించి కేసులు నమోదు చేస్తాం.

ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

నవతెలంగాణ-జనగామ

18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు బూత్‌లెవెల్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకే ఈ స్వీప్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజాస్వామ్య దేశములో ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యమైందన్నారు. ఓటు హక్కు ద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చు అన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఓటు చాలా విలువైందని, ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు. బీఎల్వోలు తప్పనిసరిగా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని వారికి సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో 098 జనగామ సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కొమురయ్య, డీఏఓ వినోద్‌కుమార్, డీఈవో రాము, కమిషనర్ వెంకటేశ్వర్లు, డీటీ జగన్, తహసిల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : ఓటు హక్కుకు ప్రజాస్వామ్య వ్యవస్థలో వజ్రాయుధం లాంటిదని తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచనలతో తహసీల్దార్ ఆధ్వర్యంలో సిస్టమాటిక్ ఓటర్ ఎలక్టోరల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (స్వీప్)లో భాగంగా శుక్రవారం బూత్ లెవెల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటీ విజయకుమార్, ఎన్నికల డీటీ రాజేష్ కుమార్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, ఆర్ఐ అర్జున్, రవీందర్, ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్, సూపర్వైజర్లు బీఎల్ఓలు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, స్వయం సహాయక మహిళ సభ్యులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ప్రణాళిక పునరుచ్చరణతో విజయం

సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి అశోక్

నవతెలంగాణ-రఘునాథపల్లి



ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని, చదువుతోనే సామాన్యుడు కూడా శక్తివంతుడుగా మారుతాడని, విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, శాస్త్రీయ ప్రణాళిక పునరుచ్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చని సైకాలజిస్ట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా మూడ్రోజులు చేపట్టిన ప్రేరణ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఖిలేషాపూర్ కస్తూరిబా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సునీత అధ్యక్షతన నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంతో ఎత్తుకైనా ఎదగవచ్చని సూచించారు. విద్యార్థులు ఇలాంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పదేండ్లుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా ఆయన విద్యార్థులకు వివరించారు. తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంకం పాడొద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ఇంగ్లీష్, గణితము, సామాన్య శాస్త్రం విషయ నిపుణులు కష్ణమూర్తి, బాలరాజు, పరమేశ్వర్‌తో పాటు కస్తూర్బా విద్యాలయ ఉపాధ్యాయులు స్వప్న, రాజ్యలక్ష్మి, దేవి, ప్రభ, శ్రీలత, వినోద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట
మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళన

నవతెలంగాణ-బచ్చన్నపేట



రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వేధింపులతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పడ మటి కేశవపూర్‌లో చోటు చేసుకుంది. మృతుడి భార్య, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండ లంలోని పడమటి కేశవ పూర్ గ్రామానికి చెందిన కొమ్మాట రఘుపతి (40) వ్యవసాయం చేసుకుంటూ కు టుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఇతనికి గ్రామంలోని సర్వే నెంబర్ 75, 76లలో 1.30 గుంటల భూమి ఉంది. ఇందులో సర్వే నెంబర్ 76లో గల భూమిలో 36ఏండ్లుగా వ్యవసాయం చేసుకుంటూ ఉన్నప్పటికీ ఆ భూమి తన పేరు మీద లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాడు. అక్కడ పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కొలనుపాక సుమన్ రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుని చివరికి పట్టా చేసేందుకు రూ.4లక్షల50వేలు డిమాండ్ చేశారు. దీంతో మనస్థాపం చెంది వ్యవసాయ బావి వద్ద ఉరేసుకుని మృతి చెందినట్టు తెలిపారు. తన భర్త మృతికి సీనియర్ అసిస్టెంట్ సుమన్ కారణమని, అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.



రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టరు లను పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మండలం లో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం లో పోలీసు లు పెట్రో లింగ్ నిర్వహిస్తున్న తరుణంలో గార్ల కు చెందిన సయ్యద్ సలీం కు చెందిన ట్రాక్టరు,గోపాలపురం కు చెందిన సావిటి వీరయ్య కు చెందిన ట్రాక్టరు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న క్రమంలో పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పిల్లలకు మెరుగైన సంరక్షణ కల్పించాలి
అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్


నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అవసరమైన పిల్లలకు మెరుగైన సంరక్షణ కల్పించాలని, పిల్లల సంరక్షణ కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పెంకేష్ కుమార్ అన్నారు. శుక్ర వారం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వాయో వద్దుల శాఖ, జిల్లా బాలల పరి రక్షణ విభాగం ఆధ్వ ర్యంలో నడుస్తున్న బాలసదన్‌ను డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు బలాల న్యాయ చట్టం 2015 ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పునరుద్ధరణ పరిశీలనకు సంద ర్శించారు. కమిటీలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు) చైర్పర్సన్ గా, మెంబెర్స్ గా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి , మెడికల్ ఆఫీసర్, సైకా లజిస్ట్, ఎన్జీవో ప్రతినిధి కమిటీలో సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు) కమిటీ సభ్యులతో జిల్లాలోని బాలసదనంను సందర్శించి రికార్డులతో పాటు, పిల్లల మౌలిక వసతులు, భోజన వసతులు, వైద్య సదుపాయాలు, విద్యా వసతులు గురుంచి సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలను పరిశీలించారు. భోజనశాల, వంటగది, బాత్రూమ్, వసతి గహాలు అధ్యయన గది ఇంకా పరిసరాల పరిశుభ్రత పరిశీలించి, అక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. బలాల న్యాయ చట్టం 2015 ప్రకారం 18ఏండ్లలోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జే.జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, సైకాలజిస్ట్ లిఖితరాణి, శ్రీకల్ప ఎన్జీవో ప్రతినిధి కల్పలత బాలసదనం సూపర్డెంట్ వేరోనికా, ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్న, చిల్డ్రన్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ఘన విజయం'

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయమని రాజీవ్‌గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్దేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన పరి పాలనకు ప్రజలు చం*మగీతం పాడారని, తెలం గాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్‌ను మింగేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను పాలకులు రాకుండా ఆలస్యం చేశారని, తద్వారా కొంతమంది సర్పంచ్లు వారి ఆస్తులు అమ్ముకోవడం, మహిళా సర్పంచులు అయితే పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న పది పదిహేను రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జిల్లాలో మహిళా సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు నర్సింగరావు, బుచ్చిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరుల వర్ధంతి గోడపత్రికలు ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాలాజీపేట, ఏజెన్సీలోని కొత్తగుంపు, నర్సాపురం గ్రామాలలో షాహిద్ భగత్ సింగ్, రాజగురు, సుకుదేవ్‌ల 93వ వర్ధంతి గోడ పత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ..భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవుల పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామిక హక్కులను, ఆదివాసీల హక్కులను హరించి వేస్తున్న ఆర్.ఎస్.ఎస్, బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు కొత్త సికేస్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు పొడుగు వెంకన్న, చంద్రకళ, ఏర్ని సురేష్, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : దేశం కోసం చిరు ప్రాయంలోనే ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలపై పోరాడాలని పివైఎల్ మండల కార్యదర్శి బి. మంగీలాల్ అన్నారు.ఈ నెల 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలను వాడవాడలా నిర్వహించాలని కోరుతూ శుక్రవారం గార్ల, అంజనా పురం, చిన్నకిష్టాపురం, పెద్దకిష్టాపురం గ్రామాల్లో గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాబు, పూర్ణ, ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్ తెలిపాడు మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఆ సంఘం సభ్యులతో కలిసి ఏకాగ్రీవంగా ఆ గ్రామ కమిటీని ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని శుక్రవారం మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని కుల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగింది అని తెలిపాడు, మున్నూరు కాపు సంఘం ఎన్నికలు మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకుంటామని తెలిపాడు ఎన్నికల లో రామన్నగూడెం గ్రామ నూతన అధ్యక్షునిగా కనకం కిష్టయ్య, ఉపాధ్యక్షుని గా గాండ్ల రాజు ,సూధం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కనకం వీరయ్య, కోశాధికారిగా, ఆకుతోట రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా, సింగంశెట్టి శెట్టి కొమురయ్య, గోలి యాదగిరి, గాండ్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులు బండి సోమయ్య సలహాదారు ఆకుతోట సోమనర్సయ్య లను ఎన్నిక చేసామని తెలిపాడు నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం క్రిష్టయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పాశం వీరయ్య, ఆకుతోట రామన్న, బండి శీను పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నుంచి వీరబాబు తొలగింపు

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



నవతెలంగాణ-మరిపెడ

ఎస్ఎఫ్ఐ సంఘానికి పెద్దబోయిన వీరబాబుకు ఎలాంటి సంబంధం లేదని సంఘం నుంచి అతన్ని తొలగించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు తెలిపారు. శనివారం మరిపెడ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధు మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పని చేసిన వీరబాబును క్రమశిక్షణ ఉల్లంఘించారని, తన పద్ధతిలో మార్చుకోవాలని ఎస్ఎఫ్ఐపై కమిటీలు సూచించినప్పటికీ పట్టించుకోకుండా రోజురోజుకు ఆయన ఆర్థిక అరాచకాలకు పాల్పడినట్లు సంఘం సర్వేలో తేలడంతో అతన్ని తొలగించినట్టు తెలిపారు.ఎస్ఎఫ్ఐ పేరుతో ఆర్థిక ఆరాచకత్వానికి పాల్పడుతున్నాడని తెలిపారు. కార్యక్రమంలో మరిపెడ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నూకల నరేష్‌రెడ్డి

ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అతని అనుచరులు మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నూకల అభినవరెడ్డి, మూల మురళీధర్‌రెడ్డి ,చౌహన్ బానోతు, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, మెంచు అశోక్‌తో పాటు మరి కొంతమంది ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో గురువారం రాత్రి హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్, రామచంద్రనాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు రామసహాయం, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పని చేయాలి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరికృష్ణగౌడ్

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన మండల యూత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సురేష్‌తో కలిసి మాట్లాడారు. త్వరలో జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. యూత్ నాయకులు సమన్వయంతో పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ పన్నీరు వేణు, జిల్లా సంయుక్త కార్యదర్శి పూర్ణచందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి కొండ్రాతి శ్రీనాథ్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, మండల ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు సంపత్ పాల్గొన్నారు.

ఆ ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

కేసముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలో మామూళ్ల కోసం ఒక లారీ డ్రైవర్ను బట్టలిప్పి కొట్టి నడిరోడ్డుపై నడిపించిన ఘటనలో ఇద్దరు కానిస్టేబుళ్ల అంగోతి వీరన్న, ఏం సాంబయ్యలను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజుల క్రితం కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుళ్లపై వచ్చిన ఆరోపణల గురించి విచారణ జరిపి చర్య తీసుకున్నట్లు వెల్లడించారు. పోలీస్ శాఖలో పని చేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడటం దురదష్టకరమన్నారు. ఈ ఘటనలో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో అలజడి సష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజల క్షేమం కోసమే పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని తెలిపారు.

ఏడు లీటర్ల గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా నాటు సారా కలిగి ఉన్న మహిళ పై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట గ్రామంలో పోలీసులు పెట్రో లింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ధారవాత్ పద్మ అనే మహిళ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 7 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చిన్నముప్పారం డీలర్ మాటూరి మాయారి(వెన్నెల) ప్రధాన కారదర్శిగా బానోత్ రాజు, ఉప అధ్యక్షులు గబ్బట సురేష్, గౌవురావా అధ్యక్షులు వసంత, వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మధుసూదనరెడ్డి, ఉప్పలమ్మ, హేమ్లా, సావిత్రి వెంకన్న, డీలర్స్ పాల్గొన్నారు.

నేడు భగత్ సింగ్ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ప్రజా సంఘాల అధ్వర్యంలో సాయంత్రం 6:30గంటలకు నిర్వహించే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాలు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు సరఫరా చేసే నీటిని తాగొద్దు

నవతెలంగాణ-గార్ల

గార్ల పట్టణ ప్రజలకు ఫిల్టర్ బెడ్ ద్వారా పాత వాటర్ ట్యాంక్, ఎంపిడివో కార్యాలయం ట్యాంక్, ఇందిరా నగర్ ట్యాంక్ ల నుండి శనివారం పంపుల ద్వారా అందించే నీటిని తాగునీటి గా ఉపయోగించ వద్దని కేవలం వాడకానికి మాత్రమే ఉపయోగించాలని పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ పథకం క్రింద అందిస్తున్న నీటి సరఫరా పైపు లైన్ లు మరమ్మత్తులకు గురైనట్లు మిషన్ భగీరథ ఎఈ తెలిపారని ప్రజలు నీటి ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా ఫిల్టర్ బెడ్ నీటి ని ఇండ్లలో వాడకానికి మాత్రమే సరఫరా చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు.



వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.79,866

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని మర్రి గూడెం శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం దేవాలయం ప్రాంగణంలో ఆలయ అధికారులు లెక్కింపు చేపట్టగా 79,866 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాలయం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవితా తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఇవో కలకోట వేణుగోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్,కమిటీ సభ్యులు యం.నరేందర్, యం.గిరి,ఆలయ అర్చకులు రాము, గ్రామస్థులు రాములు,పి.రమేష్ బాబు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

మద్యంతో మత్తులో యువత చిత్తు

ఒక్కో గ్రామంలో ఐదు నుంచి 10వరకు బెల్ట్ షాపులు

పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో, మండలంలోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. అధికంగా మద్యం బాటిళ్లను వైన్స్ షాపుల నుంచి వాహనాలలో తీసుకెళ్తున్నారనే సమాచారం వస్తే చాలు ఎక్సైజ్ అధికారులు వెంటబడి దాడులు చేసి సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నన్ని రోజులు గ్రామాల్లో మద్యం లభించేది కాదు. ఎన్నికల కోడ్ ముగియడంతో తిరిగి గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరందుకుంది.

విచ్చల విడిగా బెల్ట్ షాపులు...

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులు ఉండగా ఒక్కొక్క వార్డులో 10 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఇక గ్రామాల పరిస్థితి కూడా అలాగే ఉంది. ఒక్కొక్క గ్రామంలో 10కి పైనే బెల్ట్ షాపులు నిర్వహించడం గమనార్హం. ఈ బెల్ట్ షాపులకు టైంతో పనిలేదు. ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు మద్యం అమ్ముతూనే ఉంటారు.

మద్యం మత్తులో యువత...

గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతుండడంతో యువత మద్యానికి బానిసవుతున్నారు. కొందరైతే ఏకంగా మద్య మత్తులో కుటుంబ సభ్యులపైనే దాడులు చేస్తున్నారు. 24గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులను నిలిపేయాలని మహిళలు కోరుతున్నారు. ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థులు బెల్ట్ షాపులను ఎత్తివేస్తామని హామీ ఇవ్వడంతో కొత్త ప్రభుత్వంపైనే ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను బంద్ చేయించాలని మున్సిపాలిటీ ప్రజలతో సహా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సీపీఎస్ అంతమయ్యే వరకూ పోరాడాలి

టీఎస్ యూటీఎఫ్

రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఎస్ అంతమయ్యేంత వరకూ ఏపీఎస్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి కోరారు. శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి సభను స్థానిక గర్ల్స్ హై స్కూల్‌లో ఎ మురళీ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తన పదహారు సంవత్సరాల సర్వీసను త్యాగం చేసి కోర్టులకు వెళ్లి రాష్ట్ర వ్యాప్త సంఘాన్ని పెట్టే హక్కును సాధించి, అన్ని మేనేజ్ మెంట్లు-కేడర్లు -ప్రాంతాలకు అతీతంగా ఉపాధ్యాయులందరిని సంఘటితం చేసి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త సంఘాన్ని స్థాపించి ఊధ్యాయులకు మెరుగైన రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధించడంలో, బదిలీలలో కౌన్సిలింగ్ పద్ధతిని తేవడంలో, అనేక హక్కులను, సౌకర్యాలను సాధించడంలో, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు పాటుబడిన మహోన్నత నాయకుడు అప్పారి వెంకటస్వామి అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెను శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసుకుని పాత పెన్షన్ విద్యా విధానాన్ని సాధించడం కోసం, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం చేసే పోరాటాలలో పాలుపంచుకోవడం, పూర్వికులు చెసిన త్యాగాలను, ఉద్యమ చరిత్రను నేటి తరం ఉపాధ్యాయులు తెలుసుకుని పోరాట మార్గంలోకి రావడమే ఆదర్శ ఉద్యమ నాయకులు ఏపీఎస్ కిచ్చే నిజమైన నివాళులు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు అవారి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, జిల్లా కార్యదర్శి పి మంజుల, డి హుస్సేన్, మహా బాద్, కురవి, చిన్నగూడూరు, నర్సింహులుపేట, బయ్యారం, సీరోల్ మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, ఎం ప్రవీణ్ కుమార్, కె రాజశేఖర్, సి హెచ్ తిరుపతి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సౌభాగ్య, హరినాయక్, సురేష్, రమ్య, కుమార్, బాబు, హనుమంతు, రమేష్, బాలరాజు, భరత్, వీరన్న, వెంకట్, రాజయ్య, రాజు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో...

నూతన విద్యా విధానం రద్దు చేయాలని భగత్ సింగ్ స్పూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ జిల్లా కార్యదర్శి భానోతు దేవేందర్ కోరారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రవళిక, హేమంత, మౌనిక, చరిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం పోరాటాలు చేయడమే ఉపాధ్యాయ ఉద్యమ ఆదర్శనేత, అమరజీవి అప్పారి వెంకటస్వామికి ఘనమైన నివాళి అవుతుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకట స్వామి (ఏపీఎస్) 23వ వర్ధంతి సభ యూటీఎఫ్ కార్యాలయం లో సంఘం జిల్లా కార్యదర్శి బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో టీయస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా టీఎస్ యూ టీ ఫ్ కోశాధికారి నాగ మల్లయ్య, ఎర్ర వెంకన్న, సీనియర్ నాయకులు బంధు నారాయణ, తొర్రూరు, దంతాలపల్లి, నరసింహులపేట, పెద్దవంగర, నెల్లికుదురు నాయకులు యాకూబ్, రంజిత్, నరసింహస్వామి, అజయ్, యకయ్య, వంశీకష్ణ, పార్వతి, చిరంజీవి, లింగరాజు, జనార్ధన్, రాయలు, చైతన్య, వనజ ,కే. వెంకన్న, మధుకర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలి

-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మరిపెడ

లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుతంగా ధైర్యంతో ఓటు వేయాలని మహబూబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు సూచించారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మారెడ్డి గార్డెన్ నుండి కార్గిల్ సెంటర్ వరకు పోలీస్ కవాత్ నిర్వహించారు. ఈ కవాతులో ఎస్పీ, ఆర్డీవో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అందులో ఉన్న లోపాలను సవరించినట్లు వారు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను రాజకీయ పార్టీలు అధికారులు ప్రజలు తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ నియమాలను ఉల్లంఘించిన వారిపై తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి "సువిధ - యాప్" ద్వారా అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్నికల్లో నగదు మద్యం పంపిన పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50వేల కన్నా ఎక్కువ నగదు తీసుకెళ్తే దానికి సంబంధించిన ఆధారాలను చూపెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి సైదులు, తొర్రూర్ డి.ఎస్.పి వి సురేష్, మరిపెడ సిఐ ,బి హతిరామ్, ఎస్సై లు తెహరా బాబా, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు : ప్రతిపౌరుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, స్వేచ్ఛగా ఓటు వేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దష్టిలో పెట్టుకొని తొరూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవ్వరికీ భయపడవద్దని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని అన్నారు. ప్రజలకు మేము ఎల్లవేళలా అందుబాటులో, అండగా ఉంటామని ఎవ్వరూ భయపడవద్దని తెలిపారు. పాత నేరస్తులను, వారెంటు ఉన్న వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వి సురేష్, తొర్రూరు సిఐ సంజీవ్, మరిపెడ సిఐ అభిరామ్, తొర్రూరు సబ్ డివిజన్ ఎస్ఐలు జగదీష్, సాహెర్ బాబు, సతీష్, క్రాంతి కిరణ్, మహేష్, కేంద్ర పోలీస్ బలగాలు, సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మరిపెడ

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని అంగనవాడీ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం బోడతండఅంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను తితీసుకోవడం ద్వారా రక్తహీనత, తదితర సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా జీవించడంతో పాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం మల్లేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడి టీచర్లు ఎం కష్ణకుమారి, సంపూర్ణ, లక్ష్మీకాంత, లలిత, సత్యవతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని మహబూబాబాద్ ప్రాజెక్టు డీడబ్ల్యూఓ వరలక్ష్మి సూచించారు. పోషణ మాసంలో భాగంగా మండలకేంద్రంలోని రైతు వేదికలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను అంగన్వాడి సూపర్వైజర్ కే.సుగుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, సిడిపిఓ రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సొంతింటిని మైమరిపించేలా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు గాజులు, పూలు, పండ్లు, చీరెలు పంపిణీ చేశారు. పోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రచన, ఏఎన్ఎం పొన్నం కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జలం పొదుపుతో ప్రకృతి అదుపు

సామాజికవేత్త డాక్టర్ పరికి పండ్ల అశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రకతి ఇచ్చిన వరాలైన నేల, గాలి, నీరును పొదుపుగా వాడినప్పుడే పర్యావరణం అదుపులో ఉంటుందని, భూగర్భ జలాలను తవ్వి తోడినంత నీటిని మళ్లీ భూమి పొరల్లోకి చేర్చగల పరి జ్ఞానాన్ని సాధించి నప్పుడే మనిషి ప్రకతిని కాపా డిన వాడు అవు తాడని, ముంచు కొస్తున్న నీటి సమస్య గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని అడ్వకేట్స్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవం ను పురస్కరించుకొని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీటి కాలుష్యాన్ని అరికడుతూ, పొదుపును పాటించాలని కోరారు. అనంతరం పాల్గొన్న వారిచే నీటి పొదుపుని పాటిస్తామని ప్రమాణం చేయించారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ కాలనీ అధ్యక్షులు పల్లా రామచంద్ర రెడ్డి, పూసోజు శ్రీనివాస చారి, ఎస్ .కే. పాషా, బైరి యాదమ్మ, హరీష్, భూక్య వెంగళరావు నాయక్, ఉపేంద్ర చారి, నరేష్ లతో పాటు ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.



నీటి సంరక్షణ ప్రతి పౌరుడి విధి

నీటి సంరక్షణ ప్రతి పౌరుని ప్రాథమిక విధి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకట్రెడ్డి అన్నారు శుక్రవారం ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమనగల్‌లో పర్యావరణ పరిరక్షణ ఇన్చార్జి ఉపాధ్యాయులు బలాస్టి రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేశబోయిన. వెంకన్న, పి. జనార్ధన్ ,ఎస్ శశిధర్ ,భూక్య బాలాజీ కారు పోతుల యుగంధర్, ఎర్త్ లీడర్స్ లింగన్న, వైష్ణవి, అశ్విత, సందీప్

నరేగా సిబ్బంది వేతనాలు చెల్లించాలి

డీఆర్‌డీఓ పీడీకి వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సాంకేతిక సహాయకుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించి, పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకుల సంఘం జిల్లా నాయకులు రాము కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్లో డీఆర్డిఏ పీడీకి వినతిపత్రం ఇచ్చి రాము మాట్లాడారు. గత మూడు నెలలుగ వేతనాలు రాకపోవడంతో తీవ్రమైన ఆర్థిక కష్టాలలో ఉన్నాము అన్నారు. ఈ నెల కూడా చివరి అంకంలో ఉంది అన్నారు. ఇప్పటికే ఫీల్డ్ పోవడానికి పెట్రోల్ లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. రవాణా ఖర్చులతో పాటు కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనాలు రకపోగా అతీతక్కువ, చాలీచాలని వేతనాలతో వస్తులుండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మూడు నెలలుగా జీతం రాక పోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే ముడు నెలలా వెతనాలు మంజూరు చేయాలని కోరారు.



ఫొటోగ్రఫిలో ఫక్రుద్దీన్‌కు మరో పసిడి

- ఉత్తమ చిత్రంగా కొమురవెల్లి శివసత్తుల ఫొటో
- ఓపెన్ కలర్ ఫొటో విభాగంలో పతకం
- జాతీయ స్థాయిలో మరిపెడ కీర్తి పతాక

నవతెలంగాణ-మరిపెడ



ఒక చిత్రం వంద వాఖ్యాలతో సమానం. ఒక చిత్రం ఆ సన్ని వేశంలోని ఎన్నో భావా లను చూప రులకు వ్యక్త పరు స్తుంది. ఒక చిత్రం ప్రాంతం లేదా ప్రదేశాల భావ సారుప్యతను ప్రపంచానికి వ్యక్త పరుస్తుంది.. అలాంటి చిత్రాన్ని ఒడిసి పట్టే నైపుణ్యం ఫొటో గ్రాఫర్ సొంతం.. అలాంటి ఎన్నో చిత్రాలను తన కెమెరాలో బంధించి ప్రపంచానికి ఫొటోగ్రఫిలో కొత్త కొత్త కోణాలను పరిచయం చేసిన వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన షేక్ ఫక్రద్దీక్. సుమారు 20ఏళ్ల నుంచి ఫొటో గ్రాఫర్ గా ఎన్నో ప్రాంతాలు సందర్శించి విభిన్న జాతుల సంస్కృతులను సైతం తన కెమెరాలో బంధించి బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి మొదలుకొని ప్రపంచ స్థాయి ఫొటో గ్రఫి పోటీల్లో పాల్గొన్నా ఆయన్ని ఎన్నో పురస్కారాలు వరించాయి. ప్రతి మనిషిలోనూ ఓ కళా పోషణ ఉన్నట్లు ఆయన తీసే ప్రతి చిత్రంలోనూ ఓ కొత్త దనం ఉట ్టిపడుతుందని తోటి ఫోటోగ్రాఫర్లు, చూసిన వారు అభిప్రాయం వ్యక్త పరుస్తారు. ఈ నేపథ్యంలోనే ఆయన తీసి చిత్రాలకు మరో పసిడి పుర స్కారం వరించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ, పీఎంపీ క్లబ్ సంయుక్తంగా జాతీయస్థాయి లో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలో జాతీయ స్థాయిలో సుమారు 200మంది ఫొటోగ్రాఫర్లు పలు రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు. పోటీలో మరిపెడకు చెందిన షేక్ ఫక్రుద్దీన్ తన కెమెరాలో బంధించిన కోమరవెల్లి శివసత్తుల ఫొటోకు ఓపెన్ కలర్ విభాగంలో పసిడి పతకం లభించింది. ఫక్రుద్దీన్ ను ఫొటోగ్రాఫర్లు, సామాజిక నేతలు, అభినందించారు.

ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి

గార్ల : మండలంలో చెరువులు, కుంటలు,ఏటి పరివాహక ప్రాంతాలలో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టి భూగర్భ జలాలను కాపాడాలని ఎంపిటీసి శీలం శెట్టి రమేష్ అధికారులను కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ భట్టు నాగరాజు అధ్యతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదువుతున్న సమయంలో అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపిటీసి లు ధని యాకుల రాజకుమారి, ఎంపిడివో మంగమ్మ, అధికారులు సుధాకర్, వంశీకష్ణ, వసుంధర, సజన్ స్వరూప్, మహేందర్ బాబు, ఎల్లమ్మ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మైలారం ప్రభుత్వ పాఠశాలకు క్రీడా పరికరాల పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం కురియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.50,000 విలువ చేసే క్రీడా పరికరాలను భూపాలపల్లి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సంస్థ గతంలో కూడా పాఠశాల కు సుమారు రూ.లక్షా50వేలతో మైదానం చదును చేసి క్రీడా ప్రాంగణాన్ని సమతలం చేసినట్లు ఆర్డిటి సంస్థకు చెందిన కె లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కురియా సంస్థ వారు సమకూర్చిన క్రీడా పరికరాలను ఉపయోగించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఆఫ్రోజ్ అహ్మద్ మాట్లాడుతూ క్రీడా పరికరాలను సమకూర్చిన కురియా సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ ఆఫ్రోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు, పీఈటీ కె సరిత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువతి మృతి

నవతెలంగాణ-చిట్యాల

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాలువ పెల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపిన ప్రకారం.. కాలువ పెల్లి గ్రామానికి చెందిన వైష్ణవి బెల్లంపల్లి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతోంది. తోటి మిత్రుని బర్త్డే వేడుకల్లో పాల్గొని కేక కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ విషయాన్ని కాలేజ్ హెచ్ఓడి ఆమె తండ్రికి తెలియజేశారు. దీంతో తండ్రి కాలేజీ నుండి యువతిని ఇంటికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై వైష్ణవి ఈనెల17న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. ఇంట్లో నుండి అరుపులు కేకలు విని గ్రామస్తులు వెంటనే విషయం తెలుసుకుని యువతిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- డీఆర్డీఓ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్



నవతెలంగాణ-గణపురం

వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని డీఆర్డీఓ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామంలో నీటి కొరత లేకుండా చేతిపంపులు, బోర్ మోటార్లకు మరమ్మతులు చేయాలని కోరారు. పైపు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలన్నారు. అడిగిన వారికి పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ గోపుర శిఖర ప్రతిష్టాపన



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల ఆలయ గోపురంపై శుక్రవారం సుదర్శన చక్రం ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. అయితే గతంలో ఏర్పాటు చేసిన సుదర్శన చక్రం కోతుల దాటికి విరిగిపోయింది. దాంతో దాతలు ఇచ్చిన విరాళాలతో మళ్ళీ గోపురంపై సుదర్శన చక్రాన్ని వేదమంత్రాలతో ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా సుదర్శన చక్రానికి వేద పండితులు అన్ని రకాలపూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేద పండితులు ఆలయ కమిటీ సభ్యులు, సందర్శకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కొడవటంచ గ్రామంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి నిత్య విధి పూజలు, హెూమము, బలిహరణము సేవలు తదుపరి అరగింపు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు ఘనంగా జరిపారు. రాత్రి స్వామివారికి ఉత్సవ సేవ, అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, పూజారులు బుచ్చమాచార్యులు శ్రీనివాసచార్యులు డైరెక్టర్లు ఆలయ సిబ్బంది రవి, శ్రావణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ పరిశీలన



నవతెలంగాణ-గోవిందరావుపేట

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా మండలం లోని మొద్దులగూడెం, లక్ష్మీపురం, కర్లపల్లి, సండ్రగూడెం, బాలాజీనగర్ గాంధీనగర్, పాపాయి పల్లి, రంగపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో శుక్రవారం ఎస్ఐ ఎ కమలాకర్ పరిశీలించారు. పోలింగ్ సెంటర్స్‌లో గతంలో జరిగిన ఎన్నికల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకోవాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవిలో నీటి సమస్య ఉన్న గ్రామాలను ముందే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో ఉన్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులను మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. తాగునీరు వథా కాకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలను ముందే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న నీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓలు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పైప్ లైన్ లీకేజీలు అరికట్టి, నీరు వథా కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన గహాలకు నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు గ్రామాలలోని ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులను నెలలో మూడుసార్లు క్లీనింగ్ ప్రక్రియ చేపట్టి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీటిని అందివ్వాలని తెలిపారు. గ్రామాలలో నీటి సమస్య ఏర్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగేటప్పుడు మంచినీటి పైప్ లైన్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే మూడు నెలలు ప్రజలు నీరు వథా చేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. బోర్ వెల్స్ నిర్వహణ ఎవరు పర్యవేక్షణలో జరుగుతుంది, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై నివేదికలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, డీపీఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రిడ్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు నియోజకవర్గం ఆర్ఓ, ఐటీడీఏపీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని అన్నారు. ప్రచారంలో భాగంగా వ్యక్తిగత విమర్శలు, దాడులు చేయరాదని అన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే లోక్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి : అదనపు కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ -తాడ్వాయి



వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి గదిని, ఫార్మసిస్ట్ గదిని, స్టోర్ రూమ్, లేబర్ రూమ్, పేషంట్ వార్డ్‌ను పరిశీలించారు. మందులు, రోగుల వివరాలను వైద్యాధికారి డాక్టర్ రణధీర్ ను అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న కొండపర్తి గ్రామానికి చెందిన ఇద్దరు గర్భిణులను కలిసి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో హాజరు పట్టికను తనిఖీ చేశారు. వైద్యాధికారులు వైద్య సిబ్బంది నిరంతరం మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. కొత్తగా నియమితులైన స్టాఫ్ నర్స్‌లతో కలిసి మాట్లాడారు. డీఎంహెచ్ఓ అప్పయ్య, డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, వైద్య సిబ్బంది కే శకుంతల, డీపీఎంఓ సంజీవరావు, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, ఫార్మసిస్ట్ నాగమణి, స్టాఫ్ నర్సులు స్పందన, రంజిత, వైద్య సిబ్బంది ఉన్నారు.

నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -తాడ్వాయి



వేసవి కాలంలో నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి తాగు నీటి సరఫరా తీరుపై మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... గ్రామాల్లో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి మైక్రో ప్లాన్ తయారు చేయాలని అన్నారు. తక్కువ నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో వినియోగంలో లేని చేతి పంపులు ఉంటే మరమ్మతులు చేయించాలన్నారు. నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వాల్వుల పనితీరు పరిశీలించాలని అన్నారు. రాబోయే మూడు నెలలలో గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలని ఆదేశించారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని పౌష్టికా హారం ప్రాధాన్యత వివరించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ సిఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, ఆర్ డబ్ల్యూఎస్, ఈఈ మాణిక్య రావు, డిఈఈ యన్పిడిసిఎల్ నాగేశ్వరరావు, మండల స్పెషల్ ఆఫీసర్ అప్పయ్య, డీడబ్లుఓ స్వర్ణలత లెనినా, సీడీపీఓ మల్లీశ్వరి, తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ సుమన వాణి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి : జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు

నవతెలంగాణ-గణపురం





గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించా లని జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, సీడీపీఓ అవంతి అన్నారు. శుక్రవారం మండలంలోని పరుశురాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్త హీనత నివారించేందుకు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్, బాల్య వివాహాల వల్ల కలగే అనర్థాల పట్ల అవగాహన కల్పించారు. సూపర్వైజరు లక్ష్మీ, కోఆర్డినేటర్ అనుష, జెండర్ స్పెషలిస్ట్ మమత , కౌన్సిలర్ శైలజ, తిరుమల, అకౌంటెంట్ సురేష్, కేసు వర్కర్ సాయిరామ్, అంగన్వాడీ టీచర్లు వసంత, మానస, నవ్య, ఆయా సునీత, ఆశా పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ ఐసీడీఎస్ పరిధి కష్ణరావు పేట గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సీడీపీఓ రాధికరెడ్డి. సూపర్వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ బి సమ్మక్క మాట్లాడాడు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలన్నారు. బి సప్న, ఆశాలు పాల్గొన్నారు.

బహుళ జాతి కంపెనీ(ఏవీటీ) గుప్పిట్లో రైతులు

- శాంపిల్స్ టెస్టింగ్ పేరుతో మోసాలు..
- ఇదీ కంపెనీ నిర్వాహకుల తతంగం



నవతెలంగాణ-వాజేడు

బహుళ జాతి కంపెనీ మరో మోసానికి తెరలేపింది. ఫలితంగా వాజేడు మండలం పేరూరు, చంద్రుపట్ల గ్రామాలకు చెందిన 100మంది రైతులు పండించిన పంట మొత్తం కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఏజెన్సీలో దశాబ్ద కాలం నుండి ఏవిటి (మిర్చి బాండు) బహుళ జాతి కంపెనీ రైతులతో ఒప్పంద వ్యవసాయం కొనసాగిస్తుంది. వాతావరణంలో వచ్చిన మార్పులు, పరిస్థితుల కారణంగా మిర్చి పంటకు అధిక తెగులు రావడంతో రైతుల పంటను కాపాడుకునేందుకు కొట్టిన మందులు, కంపెనీ పెట్టె శాంపిల్స్ పరీక్షలలో రైతుల పండించిన మిర్చి పంట ఫెయిల్ అయింది. ఇదే అదునుగా చేసుకొని ఒకసారిగా ఏవిటీ కంపెనీ నిర్వాహకులు మోసానికి తెరలేపారు. కంపెనీ రైతుకి మధ్య కుదిరిన ధరల ఒప్పందాన్ని పక్కన పెట్టి మిర్చి ధర తగ్గించి మోసం చేసేందుకు తెరలేపారు. దీంతో చేసేదేమీ లేక రైతులు కంపెనీ నిర్వాహకులు పెట్టిన షరతులకు అంగీకరించారు. ఏవిటి మిర్చి ధర క్వింటాకి రూ.21000 ఉండగా, క్వింటాకు రూ.1300 తగ్గించి(కంపెనీ రైతులకు మాత్రమే) కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం 30 మంది రైతులు సుమారు 20టన్నుల మిర్చిని బస్తాలలో తొక్కి లోడ్ చేయగా, బహుళ జాతి కంపెనీ (ఏవిటీ) చెందిన ఉద్యోగి, మరల మాట మార్చుతూ శాంపిల్స్ టెస్టింగ్‌లో మిర్చి ఫెయిల్ అయినందున కొనుగోలు చేసేది లేదని తేగేసి చెప్పాడు. దీంతో ఒక్కసారిగా కంగు తిన్న రైతాంగం, కంపెనీ చేసిన మోసానికి ఒక్కో రైతు లక్షల రూపాయల్లో ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీకి చెందిన మిర్చి లోడ్ లారీలను నిలుపుదల చేసి, తమకు న్యాయం చేసే వరకు లారీలను వదిలిపెట్టమని నిరసన తెలిపారు. వెంటనే ములుగు జిల్లా అధికార యంత్రంగా స్పందించి, (ఏవిటి) బహుళ జాతి కంపెనీ నిర్వాహకుల వ్యవహారంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.

'సేయింట్ మేరీ'లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-గోవిందరావుపేట

విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని పస్రా సెయింట్ మేరీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ రక్తనిధి కేంద్రం ములుగు సిబ్బంది 19 మంది యువకుల నుండి రక్తాన్ని సేకరించారు. ఎస్ఐ ఏ కమలాకర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి యువత ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సెక్రెటరీ సిరిపల్లె జీవన్, డివైఎఫ్ఐ వైస్ ప్రెసిడెంట్ పిట్టల అరుణ్, డీవైఎఫ్ఐ మండల నాయకులు మాదాసు శ్రావణ్, జిట్టబోయిన అరవింద్, కణాల సందీప్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు .

ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే చర్యలు : ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పంట పొలాలల్లో, అడవుల్లో వన్యప్రాణుల వేటకోసం కరెంట్ తీగలు అమర్చి ప్రజల ప్రాణాలకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలం లోని రంగాపూర్ గ్రామం లో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కొందరు పంట పొలాల రక్షణ కొరకు, వన్య ప్రాణులను వేటాడేందుకు కరెంట్ తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారు. వాటి వల్ల ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని అన్నారు. రైతులు పంట రక్షణకు పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. గతంలో పస్రా పోలిస్‌స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటనలు జరిగాయని, మరోసారి పునరావృతమైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

- డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేర సురేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ లలో సమస్యలను పరిష్కరించాలని డబుల్ బెడ్‌రూమ్‌ల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... వెశాలపల్లిలో 544 డబుల్ బెడ్ రూమ్‌లను ప్రభుత్వం నిర్మించి పంపిణీ చేశారన్నారు. కానీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా తాగునీటి సౌకర్యం కల్పించాలని, వర్షాకాలం భూపాలపల్లి పట్టణానికి వెళ్లిరావడానికి కాలనీ వాసులు ఇబ్బంది పడాల్సి వస్తుందని, భాస్కర్ గడ్డ పోచమ్మ గుడి నుండి వేశాలపల్లి డబుల్ బెడ్ రూంల వరకు అర కిలోమీటర్ మేర బీటీ రోడ్ వేయాలన్నారు. గతంలో ఏర్పరిచిన సెప్టింక్ ట్యాంక్ వర్షం నీటిలో మునిగిపోయిందని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. డబుల్ బెడ్ రూం చుట్టూ పరిసరాలు చెత్తా, చెదారంతో నిండి ఉండడం వల్ల క్రిమికీటకాలు, పాములు ఇండ్లలోకి వస్తున్నాయని, కాలనీవాసులు భయభ్రాంతులకు గురౌతున్నారన్నారు. పరిసరాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. మురుగు కాలువల్లో చెత్తా, చెదారంతో నుండి నీటి సరఫరా నిలిచి పోయిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

స్నేహితుడికి చిన్న నాటి మిత్రుల చేయూత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం వజినపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్ తల్లి గట్టు బుజ్జమ్మ ఇటీవలే అకాల మరణం చెందింది. కాగా గొర్లవేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన స్నేహితులు వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం గట్టు శ్రీనివాస్ ను పరామర్శించి గట్టు బుజ్జమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ



సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివా స్‌కు రూ.6000 ఆర్థిక సహాయం అందించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు తోట రాజయ్య, దేవేందర్, సుధాకర్, సాంబయ్య, సదానందం, రాజు, విజేందర్, సంపత్, మహేందర్, యుగెందర్, ప్రతాప్, రమేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

- బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు లేదు
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క



నవతెలంగాణ- ములుగు (కన్నాయిగూడెం)

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు నియోజక వర్గంలోని కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ తో కలిసి మంత్రి డాక్టర్ సీతక్క శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ ప్రజల ఆస్తులను దోచుకున్నారని, తాము పాలకులం కాదు, సేవకులం అన్నారు. ప్రజల సమస్యలను చెప్పుకునే విధంగా ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. 100 రోజుల్లోనే, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు రూ. 500 గ్యాస్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ మహిళలకు ఉచిత బస్ ఇందిరమ్మ ఇళ్లు, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామని అన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఓడించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, అందుకే ఇచ్చిన మాట నిలపెట్టుకోవడానికి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. 2022 వరకు దేశంలో ఉన్న ప్రతి పేదవారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కడ ఇల్లు కట్టిచారో భాజపా నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 2022 నాటికి రైతుల అధ్యాయం రెట్టింపు చేస్తామని మోడీ హామీ ఇచ్చారన్నారు. కానీ పెట్టుబడి లేక లక్షల మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారన్నారు. మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దులో దీక్షలు చేస్తుంటే రైతులపై తూట పేల్చి బలితీసుకుంది బీజేపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పోషకాహారం తీసుకోవాలి

డిడబ్ల్యూఓ నాగేశ్వరరావు

నవతెలంగాణ-రేగొండ

గర్భిణీలు పోషక విలువలు గల చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని డి డబ్ల్యు ఓ నాగేశ్వరరావు, సిడిపిఓ అవంతిక అన్నారు. శుక్రవారం గోరి కొత్తపల్లి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక అంగన్వాడీ టీచర్లు రజియా బేగం సుమలత సునీత రమాదేవి మాలతి ఆశలత గర్భిణీలు బాలింతలు తల్లులు సఖి బందం తదితరులు పాల్గొన్నారు.



'దుండగులను అరెస్టు చేయాలి'

నవతెలంగాణ - ములుగు

హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని జ్యోతి నగర్, దోబీ ఘాడ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించడం చాలా హేయమైన చర్య అని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి అన్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ వీర తెలంగాణ పోరాటంలో క్రియాశీల ఉద్యమాన్ని నిర్వహించిన వీర వనిత తెలంగాణ తల్లిగా గుర్తించబడ్డ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి ఐలమ్మ విగ్రహాన్ని పునర్నిర్మాణం జరిపించాలని కోరారు. లేనియెడల అన్ని రజక సంఘాలను కలుపుకొని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాల మండలాల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉదతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా సాదు రఘు, ఉపాధ్యక్షులుగా పులిగుజ్జు వెంకన్న

నవతెలంగాణ - ములుగు



జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా రామప్ప మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు సాదు రఘు, ఉపాధ్యక్షులుగా లక్నవరం సొసైటీ అధ్యక్షులు పులిగుజ్జు వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్లో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కోపరేటివ్ అధికారి సర్దార్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ములుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా సాదు రఘు ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా పులి గుజ్జు వెంకన్న, డైరెక్టర్లుగా అలువాల ఐలయ్య,ఎలా శ్రీకాంత్, కర్ల శ్రీనివాస్, తీగల వీరన్న, దండబోయిన రఘుపతి, మాటూరి నాగేంద్రబాబు, మేకల బోయిన సాంబశివ రావు, సాదశంకర్, సాదం రవిని జిల్లా సంఘం డైరెక్టర్‌లుగా ఎన్నుకున్నారు. రఘు మాట్లాడుతూ జిల్లాలోని మత్స్య పారిశ్రా మిక సంఘాలను అన్ని విధాల అభివృద్ధి చెంది సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

పదేండ్లలో అవినీతి మచ్చలేని బీజేపీ ప్రభుత్వం

- బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్
- దేశం కోసం మరోసారి మోదీ రావాలి
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే, క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మారావు

నవతెలంగాణ - ములుగు



కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కుంభకోణాలు, అవినీతి మచ్చ లేని పాలన కొనసాగించారని, పదేళ్లో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని మాజీ ఎంపీ, మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. దేశ హితం కోసం ఎన్నో గట్టి నిర్ణయాలు తీసుకున్న మహనీయుడని కొనియాడారు. శుక్రవారం ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరుగింది. ఎంపీ అభ్యర్థితోపాటు క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్? రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని మోదీని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ములుగు నియోజక వర్గంలో 303పోలింగ బూత్‌లు ఉన్నాయని, ప్రస్తుతం బీజేపీ 303సీట్లు గెలిచిందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవాలన్నారు. 400లకు పైగా స్థానాలను గెలిపించుకొని సుపరి పాలనకోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్? అంటేనే కుటుంబ పార్టీ అని, ప్రాంతీయ పార్టీలనె పెంచిపోషించి వ్యవస్థను నాశనం చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కూడా యువత, మహిళలు మోదీని గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు. అనంతరం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ మస్కు శ్రీనివాస్ రెడ్డి,ములుగు నియోజకవర్గ ప్రబారి పోలేపల్లి నరోత్తమ్ రెడ్డి, రాష్టకార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్, చింతలపూడి బాస్కర్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి అజ్మీర ప్రహల్లాద్,బానోత్ దేవిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, భూక్య రాజునాయక్,జిల్లా పదాధికారులు ఏనుగు రవీందర్ రెడ్డి,భూక్య జవహర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు రూ.6లక్షలు మంజూరు

ఎంపీపీ బి రాణిబాయిరామారావు

నవతెలంగాణ-మహాదేవపూర్

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు మహాదేవపూర్ మండలం లోని ఐదు గ్రామాలకు రూ.6లక్షలు ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేశారని ఎంపీపీ బి రాణిబాయి రామారావు ప్రకటనలో పేర్కొన్నారు. మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో పైపులైన్ నిర్మా ణం కోసం రూ.2లక్షలు, చంద్రుపల్లి గ్రామంలో పంపుసెట్ ఏర్పాటుకు రూ.లక్ష, మద్దులపల్లి గ్రామంలో పైపులైన్ నిర్మాణంకు రూ. లక్ష, మెట్ పల్లి గ్రామంలో బోరు వేసేందుకు రూ.లక్ష, యాన్కపల్లి గ్రామంలో బోర్ నిమిత్తం రూ.2లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. మంచినీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ప్రత్యేక కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం 16 పండుగ సందర్భంగా ఉదయం 10-30 గంటల నుండి శ్రీ శుభానంద ముక్తేశ్వర స్వామి వాళ్లకు ప్రత్యేక కళ్యాణ మహోత్సవం .నిర్వహించడం జరుగుతుందని ఈవో మారుతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్శకులు కాళేశ్వరం గ్రామస్తులు అందరూ శివ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.